## 2. నీ కృపచాలును

ప: నీ కృప చాలును యేసు నీ కృప ఎంతని పొడగలను
అను దిన జీవితానికి కావాలి నీ కృప
ఆ కృపలోనే అంతయు వరకు సాగెదను

అ.ప. : నీ కృప శాశ్వత కృప నీ కృప అనంత కృప
నీ కృప అద్భుత కృప నీ కృప ఆదరించే కృప

1. శోధనలలో వేదనలతో నేను అలసియుండగా
శత్రువైన సాతానుడు నన్ను తరుముచుండగా
శాశ్వత కృపతో దరిచేరితివి
శాశ్వతానందముతో నింపితివి

2. ఈ లోక ఆశలలో ఆకర్షణలో నిన్ను మరచియుండగా
ఎండ మావులు చూచి భ్రమతో నేను పరుగిడుచుండగా
నీ కృపా బాహుళ్యముతో నన్ను చేరదీసితివి
నిత్యమైన నీ కృపతో (నన్ను) హత్తుకొంటివి

3. భూమికంటే ఆకాశము ఎంత ఉన్నమో నీ కృప ఔన్నత్యము
అది నా ఊహకు ఎంతో అతీతం వర్ణింప నశక్యమా
సిలువలో నీ కృప ప్రత్యక్షమాయెను
నన్ను రక్షించి నిత్య జీవమిచ్చెను

## 3. పాడెద నేనొక

ప: పాడెద నేనొక నూతన గీతం యేసుకు నా యేసుకు (2)
పాడెద పరవసించెద ప్రకటించెద ప్రహర్షించెద

అ.ప. : పాడెద నాట్యమాడెద నిన్నే ఆరాధించెద (2)
పాడెద నాట్యమాడెద

1. పద్మసు ద్వీపంలో యెహాను పరవసించి
పరమార్థ మర్మములు మానవాళికి అందించే
పరిశుద్ధుడా పావనుడా పరవశించి పాడెదను

2. బేతని గ్రామంలో మరియ పరవసించె
యేసుని పాదాల చెంత ఆత్మీయ బోధలు వినెను
ఎల్‌షాదాయి పోషకుడా పరవశించి పాడెదను

3. సియోను కొండపై శిష్యులు పరవసించిరి
పరిశుద్ధాత్మను పొంది బలవంతులై జయించిరి
ఎలోహిమ్ బలవంతుడా పరవశించి పాడెదను

## 4. దేవాధి దేవుని

ప: దేవాధి దేవుని స్తుతించెదము -
యేసు కృపలను తలంచెదము (2)
ఆత్మ దేవునిలో ఆనందించెదము -
ఆత్మ సత్యముతో ఆరాధించెదము

అ.ప. : హల్లెలూయా యెహోవాకే హల్లెలూయా యేసు ప్రభువుకే
హల్లెలూయా (2) పరిశుద్ధాత్మకే హల్లెలూయా త్రియేక దేవునికే

1. పరమందు ఉన్న దూత గానములు పరిశుద్ధుడు పరిశుద్ధుని
గాన ప్రతి గానములతో నిన్ను ఆరాధించగా
సజీవ యాగముగా స్తుతి స్తోత్రము చెల్లింతుము

2. పది తంతుల సితారలతో దావీదు నిన్ను కీర్తించగా
స్వరమండలములతో పొగడి నిన్ను ఆరాధించగా
సజీవ యాగముగా కీర్తించి పూజింతుము

3. ఆశ్చర్యకరమైన వెలుగు లోనికి మనలను పిలచిన దేవుడు
రాజులైన యాజకులుగా పాడి నిన్ను కీర్తింతుము
నీ గుణాతిశయములను పాడుచు ప్రకటింతుము

## 5. సిలువే నా శరణం

ప. సిలువే నా శరణం - సిలువే నా బలము
సిలువే నా కలం - స్తుతించెద అనుదినము

అప. యేసు రక్తమే నా జయమే -
ప్రతి శోధనపై విజయము
సాతానుపై ఘన విజయము -
నా యేసు ప్రభునకే స్తుతిమహిమ

1. సిలువలో యేసు కార్చిన రక్తము నన్ను కడిగి శుద్ధిచేసెను
సిలువ బలియాగము నన్ను దేవుని వారసునిగా చేసెను

2. సిలువను మోయుచు ఉపేక్షతో -
యేసును వెంబడించెదము
సిలువశక్తితో రోగ బాధలను శ్రమలను జయించెదను

3. సిలువను చూచుచు నా రక్షణను కొనసాగించెదను
సిలువను చూపుచు (నేను) సువార్తను చాటెదన్

## 6. ఆరాధింతును నిన్ను

ప: ఆరాధింతుము నిన్ను యేసు
ఆత్మ సత్యముతోను - పాడి కొనియాడి కీర్తింతును
పూజించి ఘనపరతును

అ.ప.: హల్లెలూయా.....హల్లెలూయా॥2॥
నిన్నే ఆరాధింతును

1. కృపాసత్య దేవా సిలువలో మాకై బలియై
రక్తము చిందించినావు రక్షణ నిచ్చినావు॥2॥

2. ఆశ్చర్యకరుడవైన దేవా ఆలోచనలిచ్చే ప్రభువా
బలవంతుడవైన దేవా నిత్యశాంతి నిచ్చే తండ్రి ॥2॥

3. మృత్యుంజయుడైన యేసు మహిమ ఘనతల దేవా
మట్టి ఘటములలో నీవు మహా దాత్మను ఉంచినావు

## 7. కాచి కాపాడే

ప: కాచి కాపాడే దేవ కరుణ కురిపించే యేసా
నిన్నే ఆరాధించెద నిన్నే కీర్తించెద
నీతోనే సాగేద క్షేమంగా గమ్యం చేరెద

అ.ప. : నిన్నే ఆరాధించెద నిన్నే కీర్తించెద

1. సాతాను శోధనలు అధికము లైనప్పుడు
నా అడుగులు జారుటకు తడబడినప్పుడు
నీ దక్షిణ హస్తముతో నన్ను ఆదుకొంటివా(2)

2. మరణ లోయలలో నేను నడిచినప్పుడు
నా విశ్వాసము సడలి సుడివడినప్పుడు
నీ సిలువ మరణముతో నన్ను ఆదుకొంటివా

3. కరువు కష్టముతో నేను కృంగినప్పుడు
నా కన్నీటితో పడక తేలినప్పుడు
నా కన్న తండ్రిగా నీ కౌగిట చేర్చితివా

## 8. ప్రభువా నేను నిన్ను

ప: ప్రభువా నేను నిన్ను నమ్మితిని
యేసు ప్రభువా నేను నిన్ను చేరితిని
కృపతో గావుమా నా కన్నీరు తుడువుమా

అ.ప. : ఓ ప్రభువా నా ప్రభువా

1. కలుషిత పాపలోకములో -
కడలి కెరటాల ప్రవాహంలో
కొట్టుకొనిపోయే -
నా నావను దరికి చేర్చుమా

2. గాఢంధకార లోయలలో -
గాయములు తగిలిన వేళలో
గాయములను పొంది నాకై స్వస్థత నిచ్చితివి

MP3 - 4

## 9. సర్వజనులారా

ప: సర్వజనులారా చప్పట్లు కొట్టుడి
జయ ధ్వనులతో యెహోవా (దేవుని) గూర్చి పాడుడి

అ.ప. : జయగీతం పాడుదం జయ ధ్వనులతో పాడుదము
యేసయ్య రారాజని

1. సర్వసృష్టికి యేసే కర్తయైయున్నాడు
సర్వ భూమికి ఆయనే రాజైయున్నాడు
స్వరమెత్తి పాటలు పాడెదము
సంగీతములతో నాట్య మాడెదము

2. యాకోబును ప్రేమించి స్వాస్థ్యమును నిచ్చెను
మనలను ప్రేమించి రక్షణ నిచ్చెను
స్వరమెత్తి పాటలు పాడెదము
సంగీతములతో నాట్య మాడెదము

3. అబ్రాహాం దేవుడు రాజుగా ఆసీనుడాయెన్
జనముల ప్రధానులలో మహోన్నతుడాయెన్
రమ్యముగా పాటలు పాడెదము
రక్షణ గీతములు పాడి ఆరాధించెదము

## 10. దేశమా భారతదేశమా

ప: దేశమా భారతదేశమా భయపడకుమా (2)
సంతోషించి గంతులు వేయుమా -
ఆనందించి ఆరాధించుమా
అ.ప. : తొలకరి వర్షం కురిసియున్నది
కడవరి వర్షం కురియుచున్నది
యేసే రానైయున్నాడు - దేశమా సిద్ధపడుమా
1. కోట్లలో ధ్యానము నిండియున్నది
సంఘములో వాక్యం సమృద్ధిగా ఉన్నది
యేసయ్యజీవాహారము-దేశమా సంతోషించుమా (2)
2. క్రొత్త ద్రాక్షా రసము పారుచున్నది
యేసయ్య రక్తము ప్రవహించుచున్నది
యేసే రమ్మనుచున్నాడు - దేశమా రక్షణ పొందుమా (2)
3. క్రొత్త తైలం - పోయబడుచున్నది
పరిశుద్ధాత్మ - కుమ్మరింపబడుచున్నది
క్రీస్తే అభిషిక్తుడై వచ్చును - దేశమా ఆత్మను పొందుమా (2)

## 11. అతి పరిశుద్ధుడు

ప. అతి పరిశుద్ధుడా అతి కాంక్షనీయుడా
అతి సుందరుడా నా స్తుతికి కారణభూతుడా
అప. యేసే నా ప్రియుడు యేసే నా వరుడు ॥2॥
నావాడు నేను అతని దానను
1. యేసే ధవళవర్ణుడు - యేసే రత్నవర్ణుడు
యేసే పరిశుద్ధుడు -
నా రక్షణకు కారకుడు
2. యేసే సుందరుడు-
పదివేలలో అతి కాంక్షనీయుడు
యేసే స్తుతికిపాత్రుడు -
యేసే స్తుతికి కారకుడు
3. యేసే ప్రేమమయుడు -
పోయబడిన పరిమళ తైలము
యేసే నా పరిమళము -
ఆ సువాసన వ్యాపించెదను

## 12. ఆశ్చర్యమైన

ప : ఆశ్చర్యమైన ప్రేమ అది అంతము లేని ప్రేమా
దేవుని ప్రేమ క్రీస్తు యేసుని ప్రేమ

అ.ప. : ఆహా అద్భుత ప్రేమ ఆశ్చర్య ప్రేమ యేసు ప్రేమ

1. మహిమను వీడిన ప్రేమ మనిషిని చేరిన ప్రేమ
మరణమై లేచిన ప్రేమ - మార్పును ఇచ్చిన ప్రేమ
నాకు మార్పును యిచ్చిన ప్రేమ

2. బాధ్యతయైన ప్రేమ-భయమును బాపిన ప్రేమ
భారముల్ తీర్చిన ప్రేమ - భద్రత నిచ్చిన ప్రేమ
నాకు భద్రత నిచ్చిన ప్రేమ

3. మధురమైనది ప్రేమ - మరువలేనిది ప్రేమ
మార్గమై నడిచిన ప్రేమ-మహిమలో చేర్చును ప్రేమ
నన్ను మహిమకు చేర్చును ప్రేమ

## 13. గానము చేయవే

గానము చేయవే ఓ మనసా స్తుతి గానము చేయవే
ప్రభు యేసుకు గానము చేయవే ॥2॥
హల్లేలుయా హల్లేలుయా హోసన్న హల్లేలుయా
హల్లేలుయా యేసన్న
1. నీకు జీవము నొసగే జీవప్రధాత ప్రభు యేసే
ఆ జీవముతో ప్రభుని స్తుతించినా నిత్య జీవము నొసగు
హల్లేలుయా హల్లేలుయా హోసన్న హల్లేలుయా
హల్లేలుయా యేసన్న
2. నీ జీవతముపై కమ్మిన కారుచీకటి మేఘాలను
ఆ జీవముతో ప్రభుని స్తుతించిన నిత్య వెలుగుగా చేయును
హల్లేలుయా హల్లేలుయా హోసన్న హల్లేలుయా
హల్లేలుయా యేసన్న
3. తల్లిదండ్రులు విడిచిన సతిసుతులే మరచిన
పరమ తండ్రి ప్రభుని స్తుతించిన నిత్య ఆదరణ నిచ్చును
హల్లేలుయా హల్లేలుయా హోసన్న హల్లేలుయా
హల్లేలుయా యేసన్న

## 14. సర్వోన్నతమైన

యేసుక్రీస్తు అందరికీ ప్రభువు - ఆయనే లోకరక్షకుడు
ఆయనే రోగుల వైద్యుడు
1. పాపులను రక్షించ లోకానికి వచ్చినాడు
పాపములుపోవ రక్తం చిందించినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
2. రోగులను స్వస్థపర్చ లోకానికీవచ్చినాడు
రోగములు పోగొట్టి గాయములు పొందినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
3. బలహీనులను బలపర్చి లోకానికొచ్చినాడు
బలవంతులుగా చేయుటకు ఆత్మను ఇచ్చినాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా
4. పరమునకు కొనిపోవ రానైయున్నాడు
పరలోక స్వాస్థ్యమును పంచనైయున్నాడు
ఇలాంటి దేవుడు ॥3॥ ఈ లోకాన్న కానరాడే ॥2॥
నమ్ముకొనుము ఈ యేసుని నీ దేవునిగా

## 15. నన్ను ప్రేమించుటకు

నన్ను ప్రేమించుటకు ఏదైనా కారణం కలదా
కలువరి నాధుడా కరుణా సంపన్నుడా

1) తల్లి గర్భము నుండి పుట్టిన నాటి నుండి పాపిని
ప్రతి పాపమును చూచి చేసి చెడి పతనమైతిని
పావనుడా నీ పవిత్రరక్తములో కడిగి రక్షించినావు దేవా

2) శాప ఫలితం వలన రోగినై రోదిస్తుండగా
ప్రతి రాత్రి కన్నీరే అన్నపానములు కాగా
సిలువలో పొందిన గాయముల వలన స్వస్థతనిచ్చావు దేవా

3) ఎన్నికలేని నన్ను నీ సేవకై ఎన్నుకొంటివి
ఎనలేని ఘనతను నిచ్చి నన్ను ఆశీర్వదించితివి
సిలువలో నా దరిద్రతను తీసి నీ ధనము నాకు యిచ్చావు

## 16. ఆశ్చర్యకరుడా

ఆశ్రయించితిన్నయ్య యేసయ్య ఆశీర్వదించుమా మమ్మును
ఆశతో నిన్ను నమ్మియున్నాను అజేయులుగా చేయుమయ్య
1) యాకోబు యబ్బోకులో నీతో పెనుగులాడెను
భార్య పిల్లలు ధనధాన్యములున్నను
నీ దీవెనకై ఇశ్రాయేలుగా - నూతనపరచి
సర్వకాలాలకు ఆశీర్వదించావు 2nd ఆశీర్వదించావయ్య
2) యబ్బెజు యదార్థముగా నీకై ప్రార్థించెను
వేదన పుత్రుడని తల్లి పేరు పెట్టినందున
నీ దీవెనగా ఘనత నిచ్చితివి - చేయి తోడునిచ్చి
కీడును తొలగించావు విశాలపరిచావయ్య ॥2॥
3) ఏలీషా ఏలియాను రెండింతల ఆత్మనడిగెను
కష్టతరమన్నను పట్టుదలతో వెంటాడెను
నీ దీవెనగా ఆత్మను యిచ్చితివి - గొప్ప ప్రవక్తగా
అద్భుతములెన్నో చేయించియున్నావయ్య ॥2॥

## 17. స్తుతి సింహాసనాసీనుడా

స్తుతి సింహాసనాసీనుడా సర్వలోకాన్న సుందరుడా
నీవే స్తోత్రార్హుడవు ఘనత మహిమ
ప్రభావములు యుగయుగములకు నీకే చెందును
అ హల్లేలుయా - హల్లేలుయా
1) శ్రీమంతుడవు సర్వాధికారివి అత్యున్నత సింహాసనముపై
ఆసీనుడవైనావు-నలిగిన మనస్సుతో పగిలిన హృదయంతో
స్తుతి అర్పణబలిని అర్పిస్తున్నాను - అంగీకరించుము
2) ఆశ్చర్యకరుడా ఆలోచనకర్త బలమైన దేవా నిత్యుడవగు తండ్రి
ఆరాధ్య దైవమైతివి-ఆనంద గానముతో ఆర్భాటనాదముతో
స్తుతి అర్పణబలిని అర్పిస్తున్నాను - అంగీకరించుము
3) విశ్వనాథుడవు విజయవంతుడవు-విశ్వవిఖ్యాతవు
మా విశ్వాసమునకుకర్తవైనావు-విజయపథములో పరిశుద్ధాత్మతో
స్తుతి అర్పణ బలిని అర్పిస్తున్నాను-అంగీకరించుము
4) మహాఘనుడవు-మహిమోన్నతుడవు మరణము గెల్చిలేచావు
మారని దేవుడవైవు-మారని ప్రేమతో- మహిమ నిరీక్షణతో
స్తుతి అర్పణ బలిని అర్పిస్తున్నాను- అంగీకరించుము

## 18. నా శక్తితో కాదు

ప : నా శక్తితో కాదు నా బలముతో అసలే కాదు
నీ ఆత్మద్వారా కార్యములన్ని చేయుదువు

1. శత్రువులకు భయపడి
గిద్యోను గానుగచాటున ఉండగా
నీ ఆత్మ బలమునిచ్చి మిద్యానీయులను
ఓడించావు నీవు ఓడించావు

2. గొల్యాతుకు భయపడి
నీ ప్రజలు నీ కొరకు కనిపెట్టగా
నీ ఆత్మబలముతో దావీదులేచి
గొల్యాతును జయించెను

## 19. యేసయ్య నీతో సాటిరాదు

ప : యేస్సయ్య నీతో సాటిరాదు ఎవరున్నారయ్య
యేస్సయ్య నీతో సాటిరారు ఎవరు ఇలలో
అ.ప. హల్లెలూయా
1. పరిశుద్ధడవు నీవేనయ్యా -
పది వేలలో గుర్తించగలమయ్య
పది తంతుల స్వరమండలములతో -
పాడి స్తుతించెదమయ్య
2. ధవళవర్ణుడవు నీవయ్యా -
అద్వితీయ దేవుడనీవేనయ్య
రక్తంకార్చిన రత్నవర్ణుడయ్య -
రక్షణ పాత్రతో ఆరాదించెదం
3. నీతి సూర్యుడవు నీవయ్య -
నిర్మలాత్ముడవు నీవేనయ్య
నీతి తేజుడా క్రీస్తు రావయ్య -
మమ్ములను కొనిపోవ రావయ్య

## 20. అడవి వృక్షములలో

ప. : అడవి వృక్షములలో జల్దరు వృక్షమెట్లున్నదో
ఇలవేల్పులలో నా ప్రియ యేసు అట్లున్నాడు
అ.ప. : ఆనందభరితనై ఆయన నీడలో నేనుందును
ఆరాధించుచు ఆర్భాటముతో నే సాగెదన్

1. విందుశాలకు యేస్సయ్య నన్ను కొనిపోయెను
ప్రేమను ధ్వజముగా నాపై ఎత్తి రక్షించెను ॥2॥
జల్దరు పండ్లను పెట్టి నన్ను ఆదరించెను

2. షారోను పొలములో పుష్పయువలె నన్ను మార్చెను
అడవి పూలలో వల్లి పద్మమువలె (నన్ను) చేసెను
అతని ఫలములు నా జిహ్వకు మధురమాయెను

## 21. నా కొండ కోట

ప. :నా కొండ కోట ఆశ్రయ దుర్గము నీవయ్యా
నా తండ్రి తల్లి సమీప బంధువు నీవయ్యా
అ.ప. : యేసయ్య....యేసయ్య....యేసయ్య....
1. తల్లి గర్భములో పుట్టినది మొదలు నీ ఒడిలో పెంచావు
తండ్రిచాటులో పోషించుచు నన్ను బలపరిచావు
త్యాగధనుడా నీవే నాకు ఆధారమయ్యా -
నీవే నా ఆనందమయ్యా
2. నేను చేసిన అతిక్రమ క్రియలు ముందుగా ఎరిగావు
నీ కుమారుని నా విమోచనకై సిలువకు పంపావు
కరుణమూర్తి నా రక్షణకు ఆధారమయ్యా -
నీవే నా ఆనందమయ్యా
3. పరిశుద్ధాత్మ శక్తితో నన్ను నింపి నడిపావు
రాజ వంశములో (పరిశుద్ధ) యాజకునిగా నన్ను చేశావు
అభిషిక్తుడా నా మహిమకు కారకుడవయ్యా-
నీవే నా అతిశయమయ్యా

## 22. నా జీవితయాత్రలో

ప. : నా జీవితయాత్రలో నా యేసు నాతో ఉండగా
భయమేల దిగులేల..
అ.ప. : హల్లెలూయా....హల్లెలూయా....హల్లెలూయా....
1. అరణ్యయాత్రలో ఇశ్రాయేలీయులతో నీవు ఉంటివి
షేకినా మేఘంలో ఉండి వారిని పోషించి కాపాడినావు
2. గలిలయ సముద్రములో శిష్యబృందముతో -
నీవు ఉంటివి
గాలి సముద్రపు పొంగును గద్దించి అద్దరికి చేర్చినావు
3. ఆత్మీయయాత్రలో ఇమ్మానుయేలుగా మాతో ఉంటివి
ఆత్మ సంచకరువు (ను) ఇచ్చి -
మమ్మును బలపర్చి నడిపించుము

## 23. తంబుర తంతి

ప: తంబుర తంతి తాళములతో
సంగీత సితార ధ్వనులతో
శ్రీ యేసును స్తుతించి పాడెదము (2)
1. పరలోక దూతలు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని
గాన ప్రతి గానములతో -
దేవాధి దేవుని స్తుతియించిరి
ఈ దినమున నేను యేసే పరిశుద్ధుడని-స్తుతించెదను (2)
2. ఇహలోక భక్తులు పరిశుద్ధులుగా యేసయ్య రక్తములో
కడుగబడినవారై - దేవాధి దేవుని స్తుతియించిరి
ఈ దినమున నేను యేసే పరిశుద్ధుడని-స్తుతించెదను (2)
3. రారాజుగా యేసు రానైయుండే రాజ్యమును ఏలుటకు
రానైయుండే రాజాధిరాజుని స్తుతించెదము
ఈ దినమున నేను యేసే రారాజుని స్తుతించెదను

## 24. నమ్మదగినవాడు

ప: నమ్మదగినవాడు నా యేసు దేవుడు
నమ్ముకున్న యెడల యడబాయక నడుపును
అ.ప.: యేసుని నమ్మినవారలారా సిగ్గుపడక చింతించక
సాగిపోదుమా గమ్యము చేరుదుమా
1. జన్మనిచ్చిన నీ తల్లిదండ్రులైనను మాట మార్చుదురు
తోడ పుట్టిన నీవారందరు మారిపోవుదురు
మారనివాడు నా దేవుడు (2)
మారడు మాట మార్చడు (2)
2. నీకు విరోధముగా రూపించబడిన ఏ ఆయుధం వర్థిల్లదు
నీ పైకి లేచు ఏ శత్రువైనను నిలువజాలదు
మారనివాడును నా రక్షకుడు (2)
మారడు మాట మార్చడు (2)
3. మారాను పోలిన చేదైనా స్థలములలో నేను వెళ్ళగా
మనోహరముగా పరిస్థితులను మార్చిన దేవ దేవుడు
మారనివాడు నా దేవుడు (2)
మారడు మాట మార్చడు (2)

## 25. నీ పాద

ప: నీ పాద సన్నిధికి వచ్చుచున్నాను
నా ప్రార్ధన దయతో ఆలకించుమా
అ.ప.: విరిగి నలిగిన మనస్సుతో వేడుకొనుమా
పగిలిన హృదయంతో ప్రార్థించుమా

1. విరిగి నలిగిన దానిని కోరదు (ఈ) లోకము
దావీదు ప్రార్థించగా ఆత్మ రక్షణ నిచ్చితివి

2. ప్రార్థనయే ప్రభునకు పరిమళ దూపమగును
ప్రార్థనలు ప్రవాహముగా పారుచుండనీయుము

3. హిజ్కియా ప్రార్థించే కన్నీరు కార్చుచు
ఆయుష్షను పొడిగించి ఆరోగ్యమిచ్చితివి

## 26. రండి రారండి

ప.: రండి రారండి యేసుని సన్నిధికి వేగరమే
అ.ప.: సంతోషముతో గంతులు వేయుచు -
ఆనందంతో నాట్యమాడును

1. రండి కృతజ్ఞత స్తోత్రములతో
రారాజు యేసు పాద సన్నిధికి
రక్షణ పాత్రను చేబూని ఆరాధించెదము

2. పదితంతుల స్వరమండలములతో
గంభీర ధ్వనిగల సితారాలతో
పాటలు పాడి ఘనపర్చి ఆరాధించెదము

3. దశమ భాగముల్ స్వేచ్ఛార్పణలతో
దేవాధి దేవుని ఘన సన్నిధికి
సజీవయాగముగా అర్పించి ఆరాధించెదము

## 27. ప్రయాసపడి

ప: ప్రయాసపడి భారంమోసే ప్రజలారా
ప్రభువు సన్నిధికి రండి విశ్రాంతి పొందండి
యేసు సిలువ నీడలో ఆదరణ నెమ్మది
పొందుటకు రండి మీరు పొందుటకు రండి

1. ఒంటరి జీవితంలో తుంటరిగా తిరుగుతున్నావా
పాపపు భారంతో విశ్రాంతికై అన్వేషిస్తున్నావా

2. ఇహలోక ఆశలతో దారితొలగి తిరుగుచున్నావా
వ్యసన భారంతో సంతృప్తికై అన్వేషిస్తున్నావా

3. మరణపు ఛాయలలో బ్రతుకులేక ఏడుస్తున్నావా
పూజలు వ్రతములు గమ్యంకు చేర్చవు గదా (నిన్ను

## 28. పునరుత్థానుడు

ప. పునరుత్థానుడు యేసు పునరుత్థానుడు
మరణం జయించిన యేసే పునరుత్థానుడు

అ.ప. హల్లెలూయా.... హల్లెలూయా....

1. రాతి సమాధిలో ఉంచినారు
సాతానే గెలిచెనని గర్వించే ॥2॥
యేసే పునరుత్థానుడై గెలిచే ॥2॥

2. నీకై బలియైన యేసు మృత్యుంజయుడై లేచే
యేసును చూచినవారు స్తుతించే॥2॥
యేసే మృత్యుంజయుడై లేచే ॥2॥

3. మూడవ దినమున యేసయ్య చెప్పినట్లు లేచే
మరణ బాధ ఇక మనకు పోయె ॥2॥
యేసే పునరుత్థానుడై గెలిచే ॥2॥

## 29. యేసుని సిలువ

యేసుని సిలువ - పాపికి విలువ
రక్షణ పొంద - సిలువను చేరవా
ఓ మానవా చూడవా - ఆ సిలువపై యేసును

1. నీ రక్షణకై యేసు మోసెను భారమైన సిలువ
నీ పాపముకై యేసు చిందించెను పవిత్ర రక్తమును
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

2. నీ రోగములకై యేసు పొందెను సిలువలో గాయముల్
నీ స్వస్థతకై యేసు సహించెను కఠిన సిలువను
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

3. నీ రక్షణకై యేసు వెనుక మోయవలె సిలువను
నిత్యజీవముకై సిలువలో జయించుము శ్రమలను
నేడే యేసును సిలువపై చూచి రక్షణ పొందవా

## 30. ఆవిరి వంటిది

ప: ఆవిరి వంటిది ఈ జీవితం అది త్వరగా -
ఎగిరిపోవును
ఆలస్యం చేయక ఆలోచించు నేస్తమా

అ.ప.: యేసు త్వరగా వచ్చుచుండే సిద్ధపడుమ సంఘమా

1. జీవమిచ్చింది దేవదేవుడు జన్మనిచ్చింది తల్లిదండ్రులు
పునర్ జన్మనిచ్చింది దేవుడు (2) -
యేసులో నిత్య జీవము

2. లోకము దాని ఆశలన్నియు త్వరగా గతించిపోవును
యేసులో ఉన్న విశ్వాసులు (2) -
పరలోకములో సదా ఉందురు

## 31. యెహోవా నా కాపరి

ప: యెహోవా నా కాపరి పోషించే నా మేపరి
యేసయ్య నా ఊపిరి పరిశుద్ధాత్మే నానేర్పరి
అ.ప.: నా కాపరి నా మేపరి నా ఊపిరి నా నేర్పరి

1. జీవవాక్యమైన పచ్చికతో నన్ను -
పోషించుచున్నాడు
శాంతికరమైన జీవజలముతో -
నా దాహం తీర్చుచున్నాడు

2. గాఢాంధకారపు శ్రమల లోయలో -
నన్ను నడిపించుచున్నాడు
ఏ అపాయము రాకుండ -
ఇమ్మానుయేలుగా తోడున్నాడు

3. బ్రతుకు దినములన్ని నీ కృపయే క్షేమమై -
నా వెంట వచ్చును
పరిశుద్ధాత్మ తైలముతో అభిషేకించి -
నన్ను బలపరచును

## 32. ఆకాశము భూమి

ఆకాశము భూమి మార్పు చెందినా -
గతించిపోయినా
దేవా నీ నామము మారనే మారదు -
నీ ప్రేమ మారదు
ఆహా హల్లెలూయ- ఆహా హల్లెలూయా

1) ఆదిలో వాక్యమై-భూమ్యాకాశములకు కర్తవైతివి
సూర్య చంద్రులకు వెలుగువై -
పరమవెలుగైతివి

2) నరునికి రూపునిచ్చి నరకమును -
తప్పించుటకై మరణమైతివి
దేహాన్ని దేవాలయముగా మార్చి నీవు -
దేవుడావైతివి నాకు దైవమైతివి

3) రక్షణకై రక్తము కార్చి -
పాపాన్ని శుద్ధిచేసి ప్రభుడవైతివి
పరమును చేర్చుటకు -
ఆత్మను యిచ్చి సంచకరువైతివి ॥2॥

## 33. ఆర్భాట నాదంతో

ప. ఆర్భాట నాదంతో ప్రధాన దూత శబ్ధముతో
ప్రభు యేసు రానైయుండె భువిని మహారాజుగా

అప. రావయ్య యేసు రాజా మమ్మును కొనిపోవ రావా

1. కనురెప్ప పాటులో యేసుతో ఉందుము
కడువింత లెన్నియో పరమున చూచెదము

2. గొఱ్ఱెపిల్ల విందులో పాలుపొందెదము
ఏడేండ్లు పరిశుద్ధులతో ఆనందించెదము

3. ఆ మహిమ లోకములో వ్యాధిబాధలుండవు
కన్నీరు కరువులు కష్టములు ఉండవు

4. యేసు రక్తములో కడుగబడినవారు
ముద్రను పొందినవారు పరమున ఉందురు